రాయపోల్‌లో జెండా వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

చేర్యాల : కొమురవెల్లి మల్లన్న క్షేత్రంలో బతుకమ్మ అడుతున్న మహిళలు

గజ్వేల్ : దాతర్‌పల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కొండపాక(కుకునూరుపల్లి): దుద్దెడలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

సిద్దిపేటలో బతుకమ్మలతో మహిళలు

ఆడిపాడిన మహిళలు

ఊరూవాడా పూల జాతర

అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబురాలు

సిద్దిపేట జిల్లాలో శుక్రవారం సద్దుల సంబురాలు అంబరాన్నంటాయి. ముంగిళ్లన్నీ పూలసంద్రాలయ్యాయి. వీధులన్నీ పాటలతో మార్మోగాయి. మహిళలు, యువతులు తీరొక్క పూలతో అందంగా బతుకమ్మను పేర్చి కూడళ్లలో ఉంచి చిన్నా పెద్దా కలిసి పాటలతో హోరెత్తించారు. చుట్టూ తిరుగుతూ కోలాటమాడుతూ నృత్యాలు చేశారు. రామరామ రామ ఉయ్యాలో.. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ సందడి చేశారు. అనంతరం చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

-సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, అక్టోబర్ 10

సిద్దిపేటలో బతుకమ్మతో యువతి

మర్యాక్ : నర్సన్నపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

సిద్దిపేట లాల్‌కమాన్ సమీపంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

మద్దూరు(ధూళిమిట్ట): గాగిళ్లాపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కొమురవెల్లి: కిష్టంపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

తొగుట : సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా వెంకట్‌రావుపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

సిద్దిపేటలో కోలాటం ఆడుతున్న మహిళలు

హుస్నాబాద్‌లోని ఎల్లమ్మ చెరువు కట్టపై బతుకమ్మ వేడుకలకు సతీసమేతంగా హాజరైన మంత్రి పొన్నం

నంగునూరు : కొండంరాజుపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కోహెడ : కుర్మ వాడలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

హుస్నాబాద్‌లోని ఎల్లమ్మ చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న దృశ్యం

గజ్వేల్‌లో అమ్మవారి ప్రతిమ బతుకమ్మతో మహిళ

హుస్నాబాద్‌లో కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మతో వస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్

సిద్దిపేట కోమటి చెరువులో బతుకమ్మల నిమజ్జనాలు



కారు వాషింగ్ సెంటర్‌ను ప్రారంభించిన హరీశ్‌రావు

చిన్నకోడూరులో కారు వాషింగ్ సెంటర్‌ను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు గురువారం ప్రారంభించారు. అనంతరం చిన్నకోడూరులో దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ పాపయ్య, నాయకులు రవీందర్‌రెడ్డి, కాల్వ ఎల్లయ్య, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఉమేష్ చంద్ర, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్, బీఆర్ఎస్ యువజన విభాగం మండలాధ్యక్షుడు వేణు, బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు గుజ్జ రాజు, లింగం, మహేశ్, కొలను శ్రీనివాస్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

-చిన్నకోడూరు, అక్టోబర్ 10

బాలమ్మ సేవలు చిరస్మరణీయం

ములుగు, అక్టోబర్ 10 : మాజీ సర్పంచ్ చింతకింది బాలమ్మ గ్రామానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, ఉమ్మడి మెదక్ డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి అన్నారు. మండల కేంద్రం ములుగు మాజీ సర్పంచ్ చింతకింది బాలమ్మ వర్ధంతి వేడుకల్లో పాల్గొని గ్రామంలోని బాలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్ది అందరి మన్ననలు పొందిన మహిళగా బాలమ్మ నిలిచిందన్నారు. మాజీ జడ్పీకో-ఆప్షన్ సభ్యుడు సలీం, బీఆర్ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, డీసీసీ ఉపాధ్యక్షుడు రమేశ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కేఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నర్సింహారెడ్డి, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

బాలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ఈత వనాలతో గౌడన్నలకు సత్ఫలితాలు

- బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గీత వృత్తికి చేయూత
- గౌడన్నలకు వరం హరితహారం
- ఈత వనాల పెంపకంతో కల్లుకు పెరిగిన డిమాండ్
- ఫలించిన హరీశ్‌రావు కృషి.. హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞత తెలిపిన గౌడన్నలు

సిద్దిపేట, అక్టోబర్ 10 : గత ప్రభుత్వ హయాంలో కుల వృత్తులకు చేయూత నిచ్చే విధంగా కృషి చేసింది. హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈత,తాటి, గిరక తాటి మొక్కలను పెద్ద ఎత్తున పెంచడంతో వాటి ఫలితాలను గౌడన్నలు నేడు అందుకుంటున్నారు. అందుకు ఉదాహరణ సిద్దిపేట పట్టణంలోని 1వ వార్డు లింగారెడ్డిరెడ్డిపల్లి చెరువు గట్టపై పెంచిన ఈత వనమే ఇందుకు నిదర్శనం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో లక్షాలాది మొక్కలను నాటించి గౌడన్నలకు వెన్నుదన్నుగా నిలిచారు ఆప్పటి ఆర్థిక, నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసిన స్థానిక ఎమ్మెల్యే హరీశ్‌రావు కృషి మరువలేనిది. మద్యం మత్తకు యువత బానిస కావొద్దని, గీతవృత్తిని ప్రోత్సహించే విధంగా చేసిన కృషి మరువలేనిదని గీతకార్మికులు అభినందిస్తున్నారు. రోగాలను మాయం చేసే గుణం ఈత, తాటి కల్లుకు ఉండటంతో ప్రజల్లో వీటికి డిమాండ్ పెరిగింది.

లింగారెడ్డిపల్లిలో హరితహారంలో పెంచిన ఈత వనాల్లో కల్లు గీస్తున్న గీతకార్మికులు

ఎమ్మెల్యే హరీశ్‌రావుకు కృతజ్ఞతలు

కల్లు గీతా కార్మికుల వృత్తిని కాపాడడమే లక్ష్యంగా ఈత వనాలు పెంచడంతో గీతా కార్మికులకు ఉపాధి లభిస్తుంది. ఈత, తాటి కల్లు దివ్యఔషధం. అనేక వ్యాధులను నయం చేసే గుణం ఉండటంతో ఈత తాటి కల్లుకు డిమాండ్ పెరిగింది. దీంతో గీతాకార్మికులకు మేలు జరుగుతుంది. అందుకు కృషి చేసిన ఎమ్మెల్యే హరీశ్‌రావుకు గీతాకార్మికుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

-పల్లె బాలకిషన్ గౌడ్, గౌడ సంఘం నాయకులు

సిద్దిపేట టౌన్ : ధనలక్ష్మి రూపంలో ..

జనగామ క్యాంపు కార్యాలయంలో బతుకమ్మతో సతీమణి నీలిమతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

అక్కన్నపేట: మండల కేంద్రంలో దుర్గమాతను దర్శించుకుంటున్న మంత్రి పొన్నం ప్రభాకర్

దుర్గాదేవి రూపంలో దర్శనమిచ్చిన వర్గల్ సరస్వతీమాత

గజ్వేల్‌లో అమ్మవారిని దర్శించుకున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

ఆర్థిక సాయం

అక్కన్నపేట, అక్టోబర్ 10 : మండలంలోని పంతుల్‌తండా గ్రామ పంచాయతీకి చెందిన కరంటోతు స్వరూప, కవిత ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, భూక్య సేవాలాల్ కరెంటు షాక్‌తో మృతిచెందాడు. గురువారం తండాకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, నాయకులు, యువకులు కలిసి బాధిత కుటుంబాలకు రూ. 75 వేల ఆర్థిక సాయం అందించారు. భూక్య శంకర్‌నాయక్, కరంటోతు రంగునాయక్, కరంటోతు పురుషోత్తం, భానోతు దూద్యానాయక్, భానోతు వెంకటయ్య, భానోతు వాల్యానాయక్, రవి, దరావత్ తిరుపతి, రైనా నాయక్, శశికుమార్, హరిలాల్, జుంమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

సిద్దిపేట టౌన్,అక్టోబర్ 10 : చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సిద్దిపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి మిలింద్ కాంబ్లీ అన్నారు. న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సిద్దిపేట కోర్టులో శుక్రవారం మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్జి చందన, శ్రావణి యాదవ్, న్యాయవాదులు జనార్దన్ రెడ్డి,రవీందర్, ప్రవీణ్ రెడ్డి, రాజిరెడ్డి, పత్రి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం

చేర్యాల, అక్టోబర్ 10 : కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం హామీలు నేరవేర్చాలని కోరుతూ త్వరలో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, రాళ్లబండి నాగరాజు, రాళ్లబండి భాస్కర్, బోయిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు స్థల పరిశీలన

కోహెడ, అక్టోబర్ 10 : కోహెడ మండలం తంగళ్లపల్లిలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి గురువారం స్థల పరిశీలన చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాము శ్రీకాంత్, కార్యదర్శి రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్మికులకు బట్టల పంపిణీ

సిద్దిపేట,అక్టోబర్ 10 : బతుకమ్మ దసరా పండుగలను పురస్కరించుకొని సిద్దిపేట మున్సిపాలిటీలో వాటార్ సప్లయ్ విభాగంలో పనిచేస్తున్న సిబ్బంది, కార్మికులకు గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేర్గు మంజులారాజనర్సు బట్టలను పంపిణీ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు, డీఈ ప్రేరణ, ఏఈ అన్వేష్, నాయకులు అబ్దుల్ మొయిజ్, వజీర్, బందారం రాజు తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీని చాటుకున్నవృద్ధురాలు

సిద్దిపేట టౌన్,అక్టోబర్ 10 : భిక్షటన చేస్తూ జీవిస్తున్న వృద్ధురాలు నిజాయతీని చాటుకున్నది. వివరాల్లోకి వెళ్తే .. జిల్లా కేంద్రం సిద్దిపేటలో కొత్త బస్టాండ్ వద్ద భిక్షటన చేస్తున్న వృద్ధురాలికి పర్సు దొరికింది. అందులో నగదు రూ.2 వేలు ఉన్నాయి. దీంతో వెంటనే విషయాన్ని ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లింది.అనంతరం పర్సులోని డబ్బులను అధికారులకు అప్పగించి గొప్ప మనస్సును చాటింది. భిక్షాటన చేస్తూ జీవనం కొనసాగిస్తున్న వృద్ధురాలు నిజాయితీని అందురు కొనియాడారు.

భంగపడ్డ బతుకమ్మ కానుక

చిన్నకోడూరు, అక్టోబర్ 10 : తెలంగాణలోని ఆడపడుచులకు బతుకమ్మ కానుక ఇస్తానని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి మాటలతో మహిళలు మరోసారి భంగపడ్డారని మాజీ వైస్ ఎంపీపీ కీసర పాపయ్య, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు ఉమేష్ చంద్ర అన్నారు. ఈ సందర్భంగా చిన్నకోడూరులో గురువారం సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ మహిళలందరికీ బతుకమ్మ చీరలు పంపిణీ చేసి పండుగలు సంతోషంగా జరుపుకొనే విధంగా కృషి చేశారని తెలిపారు. సమావేశంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు గుజ్జ రాజు, మహేశ్, తదితరులు ఉన్నారు.

మిరుదొడ్డి: అక్టోబర్‌పేట-భూంపల్లి మండలంలోని భూంపల్లిలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి